W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-9-2025



# ఒక్కొక్క పూవేసి చందమామ

## గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు



మండల కేంద్రంలో గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. కోటి వెలుగులై విర పూసింది. అవనిమీదికి వంగిన పూల సింగిడిగా మారింది. రంగుల రంగుల పూల హంగులై బతుకమ్మ నాట్యమాడింది.

03







# ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం

## పేదవాని కళ్ళల్లో ఆనందం నింపేదే మాప్రభుత్వం

- రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తెచ్చాం
- అధికారులు ప్రజల ప్రతి పైసాకు జవాబుదారీగా ఉండాలి
- మధిర నియోజకవర్గం ముదిగొండలో డిప్యూటీ సీఎం భట్టి

ముదిగొండ, మహా

రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వెల్లువలా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం ముదిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.

10, 05

## సింగరేణి కార్మికులకు

# దసరా బోనస్

## మణుగూరులో 34% పట్ల కార్మికుల హర్షం

- కాంగ్రెస్ హయాంలోనే భారీ లాభాల పంపకం..
- పినపాక ఎమ్మెల్యే పాయం, డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన

మణుగూరు, మహా

సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా భారీ బోనస్ ప్రకటించింది. సంస్థ లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు సమక్షంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లాభాల బోనస్ వివరాలు వెల్లడించారు. సింగరేణిలో పనిచేస్తున్న 41 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ.1,95,610 లాభాల బోనస్ లభించనుంది. అలాగే దాదాపు 30 వేల మంది ఒప్పంద కార్మికులకు రూ.5,500 చొప్పున చెల్లించనున్నారు. సింగరేణి సంస్థకు మొత్తం రూ.6,394 కోట్లు ఆదాయం రాగా.. అందులో రూ.819 కోట్లను కార్మికులకు పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

# కలెక్టరేట్లో బతుకమ్మ సందడి



08

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల భాగంగా రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మల అలంకరణ పాటలు నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసా గింది.




07

# సైబర్ నేరాల బారిన పడవద్దు

## కొత్తగూడెం డిఎస్పి రెహమాన్

సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.

# బీటీపీఎస్‌లో అవినీతి బహిర్గతం

## వెంటనే గిరిజనులకు న్యాయం చేయాలి

## ఆదివాసి జేపీసీ నేత చందా లింగయ్య దొర



**మణుగూరు, మహా :** మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో అవినీతి, అక్రమాలు జరిగాయని మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్, జాతీయ ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు చందా లింగయ్య దొర తీవ్రంగా ఆగ్రహించారు. బీటీపీఎస్ భూ నిర్వాసితులకు జరిగిన అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం సాంబాయిగూడెం గ్రామంలో ఆదివాసి భూ నిర్వాసితుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2015లో బీటీపీఎస్ నిర్మాణానికి 1420 ఎకరాలు సాగు భూమి స్వాధీనం చేసుకున్నారని, 641 మంది గిరిజన భూ నిర్వాసితుల్లో కేవలం 73 మందికి మాత్రమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్, ఉద్యోగాలు ఇచ్చారని, 357 మంది భూమిలేని గిరిజనేతరులకు లబ్ధి చేకూర్చి గిరిజనులను మోసం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్నపై విచారణ సాగుతున్నా.. గతంలో అవినీతికి పాల్పడిన ఇతర బీటీపీఎస్, రెవిన్యూ అధికారులపై మాత్రం చర్యలు తీసుకోకపోవడం వెనక పెద్ద కుట్ర ఉందని విమర్శించారు. ఆ అవినీతి అక్రమాలను త్వరలో బట్టబయలు చేస్తానని హెచ్చరించారు.గిరిజన నిర్వాసితులకు భూమికి బదులు భూమి లేదా మార్కెట్ రేటుకు 5 రెట్లు అధికంగా భూ విలువ చెల్లించాలని, ప్రతి కుటుంబంలో 18 ఏళ్లు దాటిన వారికి రూ.5.50 లక్షల ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలన్నారు. ప్రతి భూ నిర్వాసిత కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించాలని .ప్రతి పంచాయతీలో వీటీడీఏలు ఏర్పాటు చేసి, కాంట్రాక్ట్ పనులు వాటికే అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.5000 ఆర్థిక సాయం 20 సంవత్సరాల పాటు ఇవ్వాలని, ప్రతి భూ నిర్వాసితునికి గృహం నిర్మించి ఇవ్వాలన్న తదితర డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో గొగ్గల (ఆర్కే) రామకృష్ణ దొర, కొమరం శ్రీను, కుంజ వెంకటరమణ, చీడెం నాగేశ్వరరావు, మడి గౌతమి, గోపాల్, కుంజ ఆదిలక్ష్మి, పూనేం విజయలక్ష్మి, ఎనిక మంగమ్మ, ఎనిక రజిని, పొడెం నరసమ్మ, మడకం శ్రీను, చిడం ఉషారాణి, పూనేం ఉష, చిడం లక్ష్మయ్య, కనితి సత్యం, పూనేం సురేంద్ర, మేకల కనకయ్య, వాగబోయిన వినోద్, నాలి మహేష్, ఉకె ప్రవీణ్, శరం బన్నీ, కారం ముత్తయ్య, ఎల్లబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగరంలో హెల్త్ క్యాంపు నిర్వహణ



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మునిసిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ లో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. క్షేత్ర స్థాయి లో గృహలను సందర్శించి మలేరియా, డెంగీ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని వైద్య సిబ్బంది గ్రామస్తులకు సూచించారు. అదేవిధంగా షుగర్, బీపీ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, జీవనశైలిలో మార్పులు చేసుకుంటూ తగిన వ్యాయామం చేయడం ద్వారా వాటిని అదుపులో పెట్టుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కుమారి, ఎంఎల్ హెచ్ పీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్లు దారుణం

- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- ఆర్ అండ్ బి అధికారులు ప్రభుత్వం ఆనందిస్తున్న పరిస్థితి





**బూర్గంపహాడ్ మహా:** అద్వానంగా పాడైపోయిన రోడ్లు ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న ప్రభుత్వం అధికారులు ఎన్నిసార్లు ఎన్ని రకాలుగా అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కూడా చలనం లేని ఆర్ అండ్ బి అధికారులు ప్రభుత్వం ఇంకా ఎవరికి చెప్పుకోవాలి ఏమి చేయాలి ఇంకా ఎన్ని ప్రాణాలు త్యాగం చేయాలి ఈ రోడ్ల పైన వాహనాలు తిరిగే పరిస్థితి లేదు స్కూలు పిల్లలు బస్సులు గాని ఆటోలు గాని పోయే పరిస్థితి లేదు గుంతల్లో పడి ఇంజన్లు ఆగిపోయి పిల్లలు రోడ్డుపైన నిలబడి  బిక్కు బిక్కు చూస్తున్న పరిస్థితి స్కూలుకు టయానికి పోయే పరిస్థితి లేదని ఆందోళన చెందుతున్న విద్యార్థులు అందుకు ప్రభుత్వం అధికారులు వెంటనే ఈ రోడ్లన్నీ మరమ్మతులు చేయాలని బిటి రోడ్లు వెయ్యాలని మట్టి  పొయ్యొద్దని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అధికారులని ప్రభుత్వాన్ని కోరుతున్నాం సారపాక నుండి బూర్గంపాడు పోయే రోడ్డు సారపాక నుండి ఇరవైండి పోయే రోడ్డు సారపాక గ్యాస్ ఆఫీసు నుండి తాళ్లగుమ్మూరు పోయే రోడ్డు ఎంత దారుణంగా ఉందో చూడండి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని బిటి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేసారు.

FOLLOW: @ANNTELUGU
23-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# పిహెచ్సిలో కంటి వైద్య శిబిరం



**ముదిగొండ సెప్టెంబర్ 22 మహా:** ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి)లో సోమవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈసందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ పుల్లయ్య,వైద్యాధికారి అంకం అరుణాదేవి 62 మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికే రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయుష్ హెూమియో వైద్యాధికారి నస్రిన్ జహాన్,సిహెచ్ఓ మధుసూదన్ రావు,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, సూపర్వైజర్స్ లత,పద్మావతి,స్టాఫ్ నర్స్ కుమారి, శారద,ఆప్తమాలీక్ అసిస్టెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన



**బూర్గంపహాడ్, మహా:** భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపాడు మండలం పినపాక పట్టి నగర్ లో ఆటో డ్రైవర్లకు వాహనదారులకు బూర్గంపాడు ఎస్సై మేడా ప్రసాద్ అవగాహన కల్పించారు. తప్పనిసరిగా ఆటో నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.అనుమానం స్పదంగా ఉండే వారి ఎవరైనా వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలని పేర్కొన్నారు.తప్పనిసరిగా సేఫ్టీ పాటించాలని హెల్మెట్ ధరించాలని ప్రవళి నిబంధనలో పాటించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా అందరు పాటించాలని లేనియెడల కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రాష్ట్ర డ్రైవింగ్ చేయరాదని పేర్కొన్నారు.

## రేషన్ డీలర్లతో సమావేశమైన తహశీల్దార్



**అశ్వాపురం.మహా:** మండలంలోని సివిల్ సప్లై డీలర్లతో తహశీల్దార్ కార్యాలయంలో తహ శీల్దార్ మణిధర్ సమా వేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భం గా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రజలందరికి అందేలా చూడాలని,షాపులు సమయ పాలన పాటించాలని ప్రతి నెల మొదటి తేదీ నుండి 15 వ తేదీ వరకు ఇవ్వాలని,డీలర్లు ప్రజలతో సఖ్యతగా ఉండాలని,బియ్యం నిల్వల్లో,రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు జరిగితే సహించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు కొడాలి వెంకటేశ్వర్లు,మండలంలోని రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం



**అశ్వాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి**

**అశ్వాపురం.మహా:** ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లోకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళుతున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.

ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.

మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం.

## ఘనంగా అమ్మ వారి నవ రాత్రులు ప్రారంభం.



**అశ్వాపురం.మహా:** అశ్వాపురం మండల పరిధిలోనీ మొండికుంట లో రాజీవ్ స్ట్రీట్ లో వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం. ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు. బాల త్రిపుర సుందరి అవతారం లో అమ్మవారు.

## మణుగూరు ఐటీఐలో బతుకమ్మ



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలలో సోమవారం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ జి రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రత్యేక విశిష్టత ఉందని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు పువ్వులతో ప్రత్యేక బతుకమ్మలను తయారు చేసి మహిళలు ఆటపాటలతో ఎంతో ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో కళాశాలలో ఈ బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఐటీఐ సూపరింటెండెంట్ టి.ఎన్. జ్యోతిరాణి, ఏటీవోలు ఎం.శ్రీనివాసరావు, జి.వి.కృష్ణారావు, ఏ.నర్సయ్య, వేణుగోపాల్ నాయుడు, ఐటీఐ ఏటీసీ సిబ్బంది భాగ్యమ్మ, దేవకరుణ, నవీన్, మధు, భార్గవ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మహెూత్సవం



**ముదిగొండ సెప్టెంబర్ 22 మహా:** మండలపరిధిలో మాదాపురం అంగన్వాడి సెంటర్లో ఐసిడిఎస్ ఆధ్వర్యం లో పోషణ మహెూత్సవాలు (ఈనెల 15 నుండి అక్టోబర్ 16 వరకు) సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ కమల ప్రియ మాట్లాడుతూ కిషోర్ బాలికలకు పోషకాహారము,రక్తహీనతపై అవగాహన కల్పించారు.అనంతరం బతకమ్మ వేడుకలు చేశారు.ఈకార్యక్రమంలో ఏసిడిపిఓ శారదశాంతి, సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం కృష్ణవేణి పద్మావతి,గ్రామ పంచాయతీ అధికారి మల్లారపు శ్రీదేవి,అంగన్వాడి టీచర్స్ గంద్ర ఉమా, విజయకుమారి, విజయలక్ష్మి, నాగేంద్ర, హైమావతి, రాజ్యలక్ష్మి, సుగుణ, రేణుక ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఊరు వెళ్తున్నారా జాగ్రత

### స్థానిక ఎస్సై మేడా ప్రసాద్



**బూర్గంపహాడ్, మహా:** దసరా పండుగకు ఊరికి వెళ్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై మేడా ప్రసాద్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, ఆయన మాట్లాడారు. దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులు పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండటంతో, ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు బాధ్యత. పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా ఆయన కోరారు. సెలవుల్లో బయటకు వెళ్ళినప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.

# ఒక్కొక్క పూవేసి చందమామ

- గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల ఘనంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి
- ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు.. ప్రత్యేక ఆకర్షణగా పది అడుగుల బతుకమ్మ
- ప్రారంభించిన ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి, కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ
- ముందుడి నడిపించిన అధికారుల సతీమణులు





**కూసుమంచి, మహా:** మండల కేంద్రంలో గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. కోటి వెలుగులై విర పూసింది. అవనిమీదికి వంగిన పూల సింగిడిగా మారింది. రంగుల రంగుల పూల హంగులై బతుకమ్మ నాట్యమాడింది. తీరొక్క పువ్వులతో కలబోత కనువిందు చేసింది. చిత్తూ చిత్తూల బొమ్మగా శివుడీ ముద్దుల బొమ్మగా బతుకమ్మ పూజలందుకుంది. పాఠశాలంతా పూలవనంలా మారింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి ఆడి పాడగా పాఠశాల మార్మోగింది. బతుకమ్మ సంబురాలు సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మండల అధికారుల సతీమణులు బతుకమ్మకు పూజలు చేసి ఆడి పాడారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరా ధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హోరెత్తించారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా'..! 'ఏమేమి పువ్వప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయొప్పుడే గౌరమ్మా'.. అంటూ ఆడి పాడి సందడి చేశారు. పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామచారి, కూసుమంచి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాడెంట్ , సెక్రటరీ పారుపల్లి రమేశ్, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ ,ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు,శేఖర్ రెడ్డి, నాజియా విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మండపాలలో కొలువైన అమ్మవారు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ గ్రామంలో దాదాపు రెండు విగ్రహాల చొప్పున మండపాలలో కొలువైయ్యాయి. విగ్రహాలను ఊరేగింపు తో ఆటా, పాటలతో సందడి తో మండపాలకు చేర్చారు. తొలి రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు. అప్పల నరసింహాపురంలో జరిగిన కార్యక్రమంలో తోట వీరభద్రయ్య, శీలం సూర్యప్రకాష్ రావు, వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, పెద్ద వెంకటనర్సయ్య, బీ.రాంబాబు, బొమ్మకంటి ఏడుకొండలు, పర్వత రాంబాబు, చింతకాయల బిక్షం తదితరులు పాల్గొన్నారు.




## విద్యుదాఘూతానికి గురై సిపిఐ సీనియర్ నేత వల్లపిన్ని మృతి



**జూలూరుపాడు, సెప్టెంబర్ 22, (మహా):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వల్లపిన్ని సత్యనారాయణ (65) ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై సోమవారం మృతి చెందాడు. ఆకస్మిక సంఘటన గ్రామస్తులను ఒక్కసారిగా కలచివేసింది. సత్యనారాయణ తన ఇంట్లోని విద్యుత్ మోటార్ వేసి ట్రాక్టర్ను నీటితో శుభ్రం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన విద్యుదాఘాతానికి గురయ్యాడు. కొద్దిసేపటి తర్వాత అతని భార్య అరుణమ్మ ఇంట్లో నుంచి బయటికి వచ్చి చూడగా భర్త కింద పడిపోయి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. ఆందోళనకు గురై పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే ఆయన మృతి చెందాడు. మృతుడికి భార్య అరుణమ్మ, కమారుడు, కుమార్తెలు ఉన్నారు. సత్యనారాయణ మృతితో కొత్తూరు గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆయన మృతదేహాన్ని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు చంద్ర నరేంద్ర కుమార్ సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ మరణం ఈ ప్రాంత వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం, యాసా రోశయ్య, టీడీపీ నాయకుడు యల్లంకి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అద్దె వాహనాల డ్రైవర్ల సమ్మె బాట

**టేకులపల్లి - మహా :** అద్దె వాహనాల డ్రైవర్లు విధులు బహిష్కరించి పిఒ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాలో మోటార్ వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి, పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... సింగరేణిలో కాంట్రాక్టు డ్రైవర్ల సీఎం పిఎఫ్ వారి అకౌంట్లో జమ చేయలేదని, డ్రైవర్లకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వెంటనే డ్రైవర్ల ప్రతినెల జీతం నుండి కట్ చేసిన డబ్బులు సీఎం పిఎఫ్ అకౌంట్ లో జమ చేసే విధంగా చూడాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇంత ఆధునిక టెక్నాలజీ ఉన్నాయి సమాజంలో మూడు సంవత్సరాల నుండి డ్రైవర్ల జీతం నుండి కట్ చేసిన డబ్బులు వారి యొక్క అకౌంట్లో చూపించకపోవడం సింగరేణి అధికారుల పనితీరుకు నిదర్శనమని వారన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఇల్లందులో జీఎం గారి వద్ద జరిగిన చర్చలు, ఫైనాన్స్ అధికారి మధు బాబు, టోటల్ ఇల్లందు కే ఓ సి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్, గుండు గుత్తగా జమ చేసిన, వివి స్లిప్స్ చూపించారని, డిసెంబర్ 31 తారీకు లోపు వారి యొక్క సీఎం పిఎఫ్ అకౌంట్ లో జమ చేస్తామని హామీ ఇవ్వడంతో, ఆందోళన విరమించాలని వారు తెలిపారు, కాలయాపన జరిగితే అన్ని సంఘాలను కలుపుకొని సింగరేణిలో ఒక్క కన్వీనియన్స్ వాహనాలు తిరగకుండా నిరవధిక సమ్మెకు పూనుకుంటామని ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనియన్స్ యూనియన్ కోశాధికారి వెంకన్న రమేష్, ధ్రువకుమార్, సాయి,జి,రాము నాగేశ్వరావు, బిక్షం, నారాయణ, కృష్ణ, వేణు, చిట్టిబాబు,



# కోయగూడెం ఆశ్రమ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



టేకులపల్లి - మహా: టేకులపల్లి మండలం కోయగూడెం ఆశ్రమ పాఠశాల వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ విద్యార్థి నాయకులు సోమవారం గిరిజన శాఖ నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఐటీడీఏ పిఓ రాహుల్ కు పిడిఎస్యు బృందం వినతిపత్రం ఇచ్చారు కోయగూడెం ఆశ్రమ పాఠశాలకు పి డి యస్ యూ విద్యార్థి సంఘం నిర్వహించిన పోరుబాటయాత్ర వసతి గృహాన్ని సందర్శించిన విషయం అందరికీ విధితమే. పిడిఎస్యు యాత్ర పరిశీలనలో అనేక సమస్యలు వెలుగులోకి తీసుకొచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అధికారులు తూతు మంత్రంగా నోటీసులు ఇస్తామనే పేరుతో చేతులు దులుపుకున్నారు తప్ప ఎలాంటి పరిష్కారం చూపలేదు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకుండా ఉండడం, మరుగుదొడ్లలో బల్లులు పడి చనిపోయి ఉన్నా శుభ్రం చేయకపోవడం, విద్యార్థులు స్నానం చేసే వద్ద దుర్వాసన రావడం,వంటలు చేసేందుకు కట్టెలు వాడకం చేసి గ్యాస్ బిల్లులు తీసుకోవడం లాంటివి అనేకం అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గిరిజన శాఖ అసమర్ధ పని విధానానికి నిదర్శనమని పి డి యస్ యూ నాయకులు అన్నారు. అదేవిధంగా గిరిజన శాఖ నిబంధనల ప్రకారం ఎస్జీటీ, క్రాఫ్ట్,పిఈటి లకు మాత్రమే వార్డెన్ల బాధ్యతలు ఇవ్వాలి. ఎక్కడ కూడా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లకు వార్డెన్ బాధ్యతలు ఇవ్వలేదు.కాని కేవలం కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో గిరిజన శాఖ నిబంధనలను తుంగలో తొక్కి కావాలనే వార్డెన్ గా నియామకం చేసి కంటిన్యూగా ఈ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం కు మాత్రమే ఎందుకు వార్డెన్ బాధ్యతలు ఇస్తున్నారని అందులో అంతర్యం ఏమిటని పి డి యస్ యూ నాయకులు వారు ప్రశ్నించారు. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం బాధ్యతల్లో ఉన్న ఈ ఉపాధ్యాయుడికి వార్డెన్ బాధ్యతలు ఇవ్వడం మూలంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా గిరిజన శాఖ తీసుకువచ్చిన ఉద్దీపన నిర్వహణలో భాగంగా తెలుగు పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించకుండా కాలయాపన చేస్తున్నాడని దీనితో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గిరిజన శాఖ నిబంధనల ఉల్లంఘనలపై ఏటీడీవో, డిడి అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. పిఓని కలిసిన బృందంలో పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెల శివ, బానోత్ నరేందర్, మోహన్ తదితరులు ఉన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన మనీషాకు ఘన సత్కారం



చింతకాని, మహా:చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థిని గార్లపాటి మనీషా తొలి రౌండ్ లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. మనీషా శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థి కావటంతో పాఠశాలలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెను శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆమె మున్ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు. ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి ప్రభుత్వ కళాశాలలో మొదటి కౌన్సిలింగ్ లోనే ఉచిత సీటు లభించటం గర్వకారణమన్నారు. వైద్య విద్యలో రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బోడేపూడి కిరణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు రేణుక, పార్వతి, సురేష్, కిరణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు 34 శాతం దసరా బోనస్

## మణుగూరులో కార్మికుల హర్షం

- కాంగ్రెస్ హయాంలోనే భారీ లాభాల పంపకం..
- పినపాక ఎమ్మెల్యే పాయం, డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన



మణుగూరు, మహా : సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా భారీ బోనస్ ప్రకటించింది. సంస్థ లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు సమక్షంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లాభాల బోనస్ వివరాలు వెల్లడించారు. సింగరేణిలో పనిచేస్తున్న 41 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ. 1,95,610 లాభాల బోనస్ లభించనుంది. అలాగే దాదాపు 30 వేల మంది ఒప్పంద కార్మికులకు రూ. 5,500 చొప్పున చెల్లించనున్నారు. సింగరేణి సంస్థకు మొత్తం రూ. 6,394 కోట్లు ఆదాయం రాగా.. అందులో రూ. 819 కోట్లను కార్మికులకు పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మణుగూరు ఏరియా సహా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గం హర్షం వ్యక్తం చేస్తోంది.

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్‌టిసి నేత కృష్ణంరాజు..

సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటాను ప్రకటించి దసరా పండగకు ముందుగానే కార్మికులకు ఇస్తానని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లులకు మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సింగరేణి శాశ్వత ఉద్యోగుల తో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ గా రూ. 819 కోట్లు బోనస్ గా చెల్లించనున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కార్మికుల సంక్షేమం కోసమే పాటు పడుతుందని తెలిపేందుకు లాభాల వాటా ప్రకటననే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో యూనియన్ నాయకులు గట్టయ్య, అబ్దుల్ రవూఫ్, రామారావు తదితరులు ఉన్నారు.

### కాంట్రాక్ట్ కార్మికులను దగా చేసిన యాజమాన్యం..

వార్షిక లాభాల వాటాలో గత ఏడాది కన్నా కేవలం 500 రూపాయలు మాత్రమే పెంచి కాంట్రాక్టు కార్మికులకు బోనస్ గా ఇస్తాననడం దారుణమని, ఇది కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేయడమేనని గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం నాయకులు నాజర్ పాషా, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు ఆర్ మధుసూదన్ రెడ్డిలు విమర్శించారు, సోమవారం ఈ మేరకు వారు కార్మికులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు, సమావేశాలలో వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్ కార్మికులకు జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపారు.



# అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే అనుచరులు



- చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న వైనం
- పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్న కొందరు కింది స్థాయి నాయకులు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 22, (మహా):** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అతి తక్కువ సమయంలోనే ఆ పార్టీకి చెందిన కొంతమంది కిందిస్థాయి నాయకులు తమకు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయంటూ గ్రామాలలో అక్రమాలకు పాల్పడుతూ ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలను దిగజారుస్తున్నారు. వీరి అక్రమ దందాలను అధికారులు సైతం అడ్డుకోకపోవడం వలన ఇదంతా గమనిస్తున్న ప్రజలు నిజంగానే వీరి అక్రమాల వెనక ఎమ్మెల్యే హస్తం ఉందా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చొరబడి తమకు తామే బడా లీడర్లమంటూ సొంత డప్పు కొట్టుకుంటూ పార్టీ ప్రతిష్టను దిగజార్చే పనులు చేపడుతున్నారు. అసలు వీరు చేసే అక్రమ పనులకు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయా.! లేవా అనేది మండల వ్యాప్తంగా ప్రజలలో చర్చ సాగుతోంది. ఇలాంటి అవినీతి ఊసరవెల్లులకు ఎమ్మెల్యే ఎలా కొమ్ము కాస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వీరు గ్రామాలలో బెదిరింపులకు పాల్పడుతూ మట్టి వ్యాపారం ఇదేచ్ఛగా సాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు తదితర పథకాలు అన్ని మా చేతిలోనే ఉన్నాయంటూ ప్రజలను మభ్యపెట్టి అక్రమ ధనార్జనకు పాల్పడుతున్న సంఘటనలు అక్కడక్కడ బయటపడుతున్నాయి. ఒక చోట నాయకుడు ఏకంగా తన అక్రమాలకు పార్టీని అడ్డు పెట్టుకోవడమే కాకుండా, తన షాపులోనే మందు తాగాలని, తన షాపులోనే వస్తువులు కొనాలని, నేను ఎప్పుడు పిలిస్తే అప్పుడు రావాలని, ఇందిరమ్మ లబ్ధిదారులకు ఆంక్షలు జారీ చేసినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఎవరైనా అధిక్రమిస్తే ఇంటి బిల్లులు కావని, ఇందిరమ్మ సెకండ్ లిస్టులో మీ పేరు ఉండదని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కొందరు వాపోతున్నారు. వీరి ఆగడాలు రోజు రోజుకు గ్రామాలలో మితిమీరుతున్న ఇటు పార్టీ పెద్దలు కానీ, అటు ఎమ్మెల్యే కానీ వారిని మందలించకపోవడం వలన ప్రజలు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో వీరి వలన పార్టీ నష్టపోవడమే కాకుండా, స్థానిక ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలు కూడా దెబ్బతినే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా మండలంలో చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే పరిస్థితి నెలకొందని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి ముగింపు పలకాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. లేనియెడల రాబోయే రోజులలో ఇలాంటి వారి వలన పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే చర్చ మండలంలో జోరుగా సాగుతోంది.

## బోనకల్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ అవగాహన సదస్సు

**బోనకల్ మహా:** ఈరోజు స్థానిక జూనియర్ కళాశాల బోనకల్ నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నర్సింగ్.శ్రీనివాసరావు కళాశాలలో వచ్చి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ గురించి మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు నిర్వహణ కోసం విద్యార్థులను సంసిద్ధం చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.





విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని. స్పెషల్ క్యాంప్ నిర్మాణానికి సన్నద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ అంతోటి.తిరుపతి రావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు ,రాజేంద్ర కుమార్ ,లక్ష్మీకాంతం , రామకృష్ణ , రమేష్ ,రాజేందర్ , ప్రియ కుమార్ రెడ్డి , ఏ యు యం కృష్ణ, శాంతిప్రియ , గ్రంథ పాలకులు ఏ మోహన్, యు డి సి మదర్, జస్వంత్, అరుణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ల మీద ప్రయాణమా బాబోయ్

**బూర్గంపహాడ్ మహా:** సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మసీదు రోడ్లో ధర్నా చేస్తూ నిరసన తెలిపాం ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అధికారులు ప్రభుత్వానికి ఎంత చెప్పినా చెవిటోడు ముందు శంఖం ఊదిన స్వామిగా ఉంది అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కూడా ఫలితం లేని పరిస్థితి కనపడుతుంది. ఇంకా ఎవరికి చెప్పుకోవాలి ఏమి చేయాలి ఈనెల తొమ్మిదో తారీఖు నాడు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరావుకు జిల్లా పరిషత్ స్కూల్లో పిల్లలకి సైకిల్ పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మసీదు రోడ్డు గురించి వినతిపత్రం ఇచ్చాం వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామపంచాయతీ సెక్రటరీ గారిని పిలిచి ఈ రోడ్డుకి మూడు






కోట్లు శాంక్షన్ అయ్యాయి వర్షాకాలం వెళ్ళిన వెంటనే రోడ్లు ఏపిస్తా అని హామీ ఇచ్చారు. కానీ తాతకాలికంగా మసీదు రోడ్డుని చేపించు అని మేము ఇచ్చిన లెటర్ గ్రామపంచాయతీ సెక్రటరీ మహేష్ కు ఇచ్చారు కానీ సెక్రటరీ వెంటనే బురద మట్టి తీసుకొచ్చి ఆ రోడ్లో పోయడం వల్ల ఆ రోడ్డున నడిచే పరిస్థితి లేదు, వెహికల్ పోయే పరిస్థితి లేదు, ఆ స్కూలుకి పిల్లలు పోయే పరిస్థితి కూడా లేదు చాలా దారుణంగా ఉంది, ఇంకా ఎన్ని సార్లు రోడ్డు మీదికి ఎక్కాలి వెంటనే ప్రభుత్వం రోడ్లని మరో ముద్దులు డాంబర్ రోడ్డు లేదా తంకర బోసి గట్టిగా తయారు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అబిదా గుంటక కృష్ణ ధర్మ ఉపేందర్ నాగేష్ కౌవులూరు నాగమణి స్థానికులు ఇస్మాయిల్ రామిరెడ్డి రాకి పాల్గొన్నారు

## బస్సప్ప క్యాంపులో ప్రారంభమైన శరన్నవరాత్రులు

**బూర్గంపహాడ్ మహా:** శరన్నవరాత్రులు బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సారపాక గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు అక్టోబర్ 2, 2025న విజయదశమితో ముగుస్తాయని గ్రామంలో ఆలయ అర్చకులు తెలియజేశారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టప కార్యక్రమం భాగంగా పురవీధులలో అమ్మవారి రూపాలను ఊరేగింపు చేసి ప్రతిష్టాపన కార్యక్రమం



చేశారు. కలశ స్థాపన విఘ్నేశ్వర పూజ ప్రతిష్టా కార్యక్రమం భక్తిశ్రద్ధుల మధ్య వేద పండితుల వేదమంత్రాలు సాక్షిగా ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆశ్రమ పాఠశాల

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని మేకలతండా ఆశ్రమ పాఠశాలలో ఏపుగా పెరిగిన టేకు చెట్లు,పచ్చని పూల మొక్కలతో చల్లని ఆహ్లాదకరమైన వాతావరణంలో మేకలతండా బాలికల ఆశ్రమ పాఠశాల పచ్చదనానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది ద్వారా బాలికలకు పచ్చని ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్యాబోధన అందుతున్నది. 2002వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ బాలికల ఆశ్రమ పాఠశాల దిగ్విజయంగా 23 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ బాలికల ఆశ్రమ పాఠశాల ఎంతోమంది ఆడపిల్లలకు విద్యా బుద్ధులను నేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో భాగం



అయ్యింది. ఈ ఆశ్రమ పాఠశాలలో 370 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. 13 మంది రెగ్యులర్ బోధన సిబ్బంది,8 మంది కాంట్రాక్ట్ సిబ్బంది బాలికలకు విద్యను బోధిస్తున్నారు. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో ఈ బాలికల ఆశ్రమం పాఠశాలకు 100% ఉత్తీర్ణత లభించింది.

# సైబర్ నేరాల బారిన పడవద్దు

## అప్రమత్తంగా ఉండాలి... కొత్తగూడెం డిఎస్పి రెహమాన్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రెహమాన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించినట్లు చెప్పారు. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 100 ద్విచక్ర వాహనాలను, 08 ఆటోలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సుమారుగా 20,000 రూపాయల విలువగల మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకుని అక్రమంగా బెల్ట్ షాపులను నడుపుతున్న 5 గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా ఈ తనిఖీలలో అక్రమంగా నిల్వ ఉంచిన 128 గ్యాస్ సిలిండర్లను స్వాదీనం చేసుకుని కనకరాజు అను వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. 2000 రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. చట్ట వ్యతిరేక సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఎస్సైలు రమణా రెడ్డి, భాదవత్ రవి సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ సందడికి కావాల్సిన ఏర్పాట్లు చేయండి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రతి పట్టణం, మండల కేంద్రం, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ కార్యక్రమాల కోసం తగిన ప్రదేశాలను గుర్తించి ముందుగానే లైటింగ్ సౌండ్ సిస్టమ్ తాగునీరు మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందున భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నదులు, చెరువులు, వాగులు, జలాశయాల వద్ద జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ సమగ్రమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని రెస్క్యూ టీంలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, అంబులెన్స్, అత్యవసర ఔషధాలను వేడుకల ప్రాంగణాల్లో సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ ప్రత్యేక గుర్తింపు పొందిందని ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా బతుకమ్మ వేడుకలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. శుభ్రత భద్రత సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లా మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఆదివాసీల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి మడకం నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి మడకం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కొరకు ఆదివాసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ రామన్నగూడెం గ్రామ ఆదివాసి రైతుల ఆత్మగౌరవ నిరవధిక దీక్ష సోమవారం జిల్లా కలెక్టరేట్ పక్కనున్న ధర్నా చౌక్ వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా మడకం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలు డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక దీక్షను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రామన్నగూడెం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 30, 36, 39లలో ఉన్న ఆదివాసీల పట్టా భూములను రెవెన్యూ, అటవీశాఖ మధ్య జాయింట్ సర్వే నిర్వహించి ఆ భూములను ఆదివాసి రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గతంలో రెండు సార్లు ఎంజాయ్ మెంట్ సర్వే చేసిన రిపోర్టులను కూడా రెవెన్యూ అధికారులు బయటపెట్టాలని కోరారు. రామన్నగూడెం గ్రామ ఆదివాసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. అంకం (వెంకమ్మ) చెరువు వరద కాలువ నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రామన్నగూడెం గ్రామపంచాయతీలో అర్హులై ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మడకం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు మాడి సీతారాములు, మడకం కన్నారావు, కొర్స శ్రీను, మోడియం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**జూలూరుపాడు, సెప్టెంబర్ 22, (మహా):** మండలంలో దేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని పాపకొల్లు, జూలూరుపాడు, వెంగన్నపాలెం, గుండెపుడి, అనంతారం, కాకర్ల, సూరారం, కొమ్ముగూడెం గ్రామాలలో భక్తులు అమ్మవారి మండపాలను మామిడి తోరణాలతో, రంగురంగుల విద్యుత్ దీపకాంతులతో, రకరకాల పూలమాలలతో సుందరంగా అలంకరించి, భక్తిశ్రద్ధలతోటి వేదమంత్రాల నడుమ మొదటి రోజు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మొదటిరోజు అమ్మవారు భక్తులకు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. అదే విధంగా రెండవ రోజు మంగళ గౌరీ దేవిగా అమ్మవారు దర్శనమిస్తారని భక్తులు తెలిపారు. ప్రతి ఏట ఎంతో భక్తిశ్రద్ధలతోటి గ్రామస్తులమంతా కలిసి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దసరా సెలవులకు పట్టణాలను విడిచి పల్లె బాట పట్టిన ఆడబిడ్డలతో గ్రామాలలో సందడి పెరగడంతోపాటు, ఒకపక్క బతుకమ్మ సంబురాలు, మరోపక్క దేవి నవరాత్రి ఉత్సవాలతో పల్లెలన్నీ భక్తి పారవశ్యంలో, ఆప్యాయత పలకరింపులతో, పులకించి పోతున్నాయి.

# ఏసుపోగు మార్తమ్మకు నివాళులు





**బోనకల్ మహా:** ఈరోజు రావి నూతల ఎస్సీ కాలనీ నందు ఏసుపోగు మార్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. భౌతికకాయాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు పరామర్శించి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. బిమారుతమ్మ కుటుంబానికి అండగా నేనున్నానంటూ ఏ ఆపద వచ్చినా కానీ మీకు ఎల్లవేళలా తోడు ఉంటానని చేబ్రోలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరు రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బానోతు శ్రీను, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాళ్లూరు గంగరాజు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు వై హేమున్, ఆవునూరి సత్యనారాయణ, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యులు తాళ్లూరి డేవిడ్, నాయకులు కొమ్మినేని నర్సయ్య, శ్రీ పాటి నాగరాజు, బొమ్మ కంటి సైదులు తాళ్లూరి ఇమ్మానియేలు,తాళ్లూరి రాంబాబు, ఇండ్ల నాని, తాళ్లూరి మురళి,బాబు,నందూ, గ్రామ ప్రజలు కాలనీవాసులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
23-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఇళ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదు








- ప్రజా ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకోవడం కాదు
- జిల్లా మంత్రులు రయ్ రయ్ మంటూ పర్యటనలు కాదు ప్రజా సమస్యలు పట్టించుకోండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో గుడిసె వాసుల పాదయాత్ర

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొమరం భీం కాలనీవాసులకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం ఆగదని ఇది ఆరంభం మాత్రమేనని జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న గుడిసె వాసుల గోస కనబడడం లేదా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రశ్నించారు. చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం వెంకటేశ్వర కాలనీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పదిహేను కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళు లర్పించి పాదయాత్రను ప్రారంభించారు. మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని గుడిసెల బతుకమ్మకు ఇల్లు ఇవ్వాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం దగ్గర సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో పోతినేని మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా నాలుగు వందల యాభై మంది పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నివాసం ఉంటే ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కొమరం భీం కాలనీవాసులు ఈ జిల్లా ప్రజలు కారా..? వారికి ఇందిరమ్మ పథకం వర్తించదా..? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తామని ఆరేళ్లు కాలయాపన చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న వీరి బాధలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మించే వరకు కనీసం తాగడానికి మంచినీళ్లు కరెంటు సౌకర్యం కల్పించమని అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను కలిసిన కనికరం లేకుండా పోయిందని అన్నారు. నీటి కోసం సెలెమెలు తవ్వకొని అవే నీళ్లు తాగుతున్న ప్రభుత్వానికి కనీస మానవత్వం లేకుండాపోయిందని విమర్శించారు. చీకటిలో జీవితాలు గడుపుతూ ఎండ వాన చలిలో గత్యంతరం లేక అక్కడే నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాములు తేళ్లు పురుగుల మధ్య తమ జీవనాన్ని కొనసాగిస్తున్న అధికారులకు మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదని పేద ప్రజల ఓట్లపై ఉన్న ప్రేమ వారి జీవితాలపై పాలకులకు లేదని విమర్శించారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు రయ్ రయ్ మంటూ సుడిగాలీ పర్యటనలు ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు చేసిన మేలు ఏంటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పేదల తరఫున పనిచేసే పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారని ఎమ్మెల్యే చొరవ చూపించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే విధంగా సహకరించాలని కోరారు. ఈ పాదయాత్ర ద్వారా అయినా జిల్లా మంత్రులకు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.అనంతరం ఓ ఎస్ డి వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ప్రజల వ్యక్తిగత దరఖాస్తులు కలెక్టర్ ఆఫీసులో అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, పద్మ, నాయకులు తులసిరామ్, ఈశం నరసింహారావు, అభిమన్యు, నందిపాటి రమేష్, కె హెచ్ ప్రసాద్, ఎం ఎస్ ప్రకాష్, శ్రీరాములు, సత్య, నిరంజన్, జలాల్, ముత్తేష్, ప్రశాంత్, బాలకృష్ణ, రాములు, రఘు, సంధ్య, జ్యోతి, అరుణ, నాగమణి, వెంకటేష్, రుహీనా తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టరేట్లో బతుకమ్మ సందడి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల భాగంగా రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మల అలంకరణ పాటలు నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత సమైక్యతకు ప్రతీక అని ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదని మహిళల సాధికారతకు సమాజంలో వారి పాత్రకు ప్రతీక అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత పర్యావరణ పరిరక్షణకు సూచిక అని బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇలాంటి సాం ప్రదాయ పండుగలు మహిళల ఆత్మ విశ్వాసం పెంపొందించడం పరస్పర ఐక్యత ను బలపరచడంలో తోడ్పడతాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, గ్రామీణ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ దిశగా పలు చర్యలు చేపడుతోంది. అందులో బతుకమ్మ పండుగ ప్రత్యేక స్థానం కలిగి ఉంది అని, ప్రతీ ఒక్కరూ ఈ పండుగను పర్యావరణ హితంగా, సమైక్యతతో జరుపుకోవాలి అని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛతాహి సేవ-2025 లో భాగంగా స్వచ్ఛోత్సవ్-పక్షోత్సవాలలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ లో అధికారులతో కలిసి కలెక్టర్ సెల్ఫీ ఫోటో దిగారు. ఈ వేడుకలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలతా లెనినా, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మెప్మా పీడీ రాజేష్, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఐడిఓసి సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
23-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సారపాక, భద్రాచలంలో రైల్వేస్టేషన్ల ఏర్పాటు

## మారిన మల్కనగిరి- పాండురంగాపురం రూటు

### ఒడిశాలో చురుగ్గా భూ సేకరణ పనులు




**బూర్గంపహాడ్ మహా:** దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించడానికి తరలివచ్చే రామభక్తుల మనోభీష్టం నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయి. గతంలో ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి నుంచి పాండు రంగాపురం వరకు రైల్వే లైను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబందించి సర్వే నిర్వహించి భూ సేకరణ పనులు ఇప్పటికే చేపట్టారు. ఇందులో భాగంగా భూ సేకరణ పనులు ఒడిశా రాష్ట్రంలో చేపట్టగా అవి ఇటీవల కాలంలో వేగం అందుకున్నాయి. ఎకరాకు రూ.10 లక్షల చొప్పున పరిహారంను భూ నిర్వాసితులకు అందిస్తున్నారు. మల్కనగిరి టూ పాండురంగాపురం బ్రా?జి లైను ఇప్పటి వరకు అనుకున్నట్లు కాకుండా రూట్ మారనుంది. ఒడిశా ఏపీ తెలంగాణ రాష్ట్రాలోని పలు గ్రామాల మీదుగా ఈ రైల్వే లైను ఏర్పాటు చేయను న్నారు. ఒడిశాలోని మల్కనగిరి నుంచి తెలంగాణలోని పాండురంగాపురం వరకు 173.61 కి.మీ. నూతన రైల్వే లైను ఏర్పాటుకు రూ.3,592 కోట్ల నిధులు కేటాయించారు. వాస్తవానికి ఈ లైను ఏర్పాటుకు 2023లోనే ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్) పూర్తయ్యింది. కాగా 2025 డిసెంబరు నాటికి భూ సేకరణ పనులు పూర్తి చేసి 2026 జనవరి నుంచి రైల్వే లైను ఏర్పాటు పనులు చేపట్టాలని లక్ష్యంతో రైల్వేశాఖ కసరత్తు చేపడు తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈ రైల్వేలైను 2030లోపు పూర్తి చేయాలని కేంద్రం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మల్కనగిరి నుంచి పాండురంగాపురం వరకు రైల్వేలైను ఏర్పాటుకు 2024న ఆగస్టులోనే కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి గతిశక్తి మాస్టర్న్ పథకంలో భాగంగా..ఈ నూతన రైల్వేలైను త్వరిత గతిన పనులు పూర్తి చేసేందుకు వేగవంతం చేసింది. గతంలో రైల్వేలైన్ మల్కనగిరి, బాదలి, పడిమెట్ల, రాజస్గూడ,లచ్చిపేట, కొండపల్లి, మోటు రైల్వే స్టేషన్లు ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్లో గతంలో కన్నాపురం(సరివెల), కూనవరం మండలంలోని కూటురుగట్టు, పల్లూరు అక్కడ నుంచి యటపాక మండలంలోని నందిగామ, తెలంగాణలోని భద్రాచలం మీదుగా పాండురంగాపురం రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేశారు. అయితే తాజాగా ఏపీలోని చింతూరు మండలం కుయుగూరు, కూనవరం మండలంలోని సీతారామపురం, భీమవరంలలో రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేసే ప్రతిపాదన సరికొత్తగా తెరపైకి వచ్చింది. కాగా తెలంగాణలోభద్రాచలం–చర్ల రోడ్డులో శివారున ఉన్న రాజుపేట (భద్రాచలం రైల్వే స్టేషన్)ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తెరపైకి రావడం విశేషం. దాదాపుగా ఇక్కడ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తారనే ప్రచారం జోరందుకుంది. భద్రాచలం రామాలయంకు కూతవేటు దూరంలోనే రైల్వేస్టేషన్ వస్తుండటంతో భవిష్యత్తులో రైలు మార్గం ద్వారా వేలాది మంది భక్తులు భద్రాద్రి రామయ్య దర్శనంకుతరలివచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. అలాగే బూర్గంపాడు మండలంలోని సారపాకలో కూడా కొత్తగా రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేయనున్నారు. ఆ చివరకు పాండురంగాపురం రైల్వేస్టేషన్కు వద్ద మల్కనగిరి నుంచి వచ్చే రైల్వేలైను ముగియనుంది



# చిన్నారుల ఆలోచన విధానానికి దిక్సూచి ప్రీ స్కూల్స్

**కారేపల్లి, మహా:** ప్రాథమిక స్థాయిలో చిన్నారుల ఆలోచన విధానానికి ప్రీ స్కూల్స్ దిక్సూచిగా మారతాయని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి పోషణ అభియాన్ బీసీ రమేష్ అన్నారు. సింగరేణి మండలంభాగ్యనగర్ తండా సెక్టార్ లో పోషణా మాసం సందర్భంగా సోమవారం సంద్రలగూడెం సూర్య తండ ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఎంత అవసరమో ఆ వయసులో వారికి నేర్పినట్లైతే అన్ని రకాలుగా అభివృద్ధి చెంది మెదడు 90 శాతం వరకు ఈ వయసులో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు స్కూలుకు హాజరు కావాలని ప్రీస్కూల్ యొక్క మెటీరియల్ గురించి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించినట్లు తెలిపారుపిల్లలకు ఆటపాటల ద్వారా అన్ని రకాల అభివృద్ధులు జరిగి వారి సర్వతో ముఖఖవృద్ధికితొడ్పడుతుంది ప్రీస్కూల్ కురావడం వలన పిల్లలకి స్నేహభావం అందరితో కలిసిమెలిసి ఆడుకోవడం ఆలోచించే విధానం ప్రారంభమవుతుందన్నారు.ఆడ మగ సమానమని లింగ వ్యవస్థ ఉండకూడదని తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఆడ పిల్లలకు 18 సంవత్సరాల లోపు పెళ్లి చేయకూడదని బాల్య వివాహాలవల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కల్పించారు.ఆటపాటలు బడి బిఅంగన్వాడి బడి.అంగన్వాడి చదువు బి సమగ్రాభివృద్ధికి నెలవుతల్లి బిడ్డ క్షేమం – అంగన్వాడి ఆశయంఅనే నినాదాలతో విద్యార్థుల సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు . ఈకార్యక్రమంలోఅంగన్వాడి టీచర్ లు 'సుశీల కమలా బాయిపద్మ ఆయాలు ప్రీస్కూల్ పిల్లలు తల్లులుయుక్త వయసు బాలికలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



**కారేపల్లి, మహా:** దసరా సందర్భంగా నిర్వహించి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం మండల వ్యాప్తంగా ప్రారంభమైయ్యాయి. శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో శివాలయం భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో విగ్రహ దాతలు తోకల లింగయ్య సుభద్ర దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని మేకల తండా, ఉసిరికాలపల్లి కోట మైసమ్మ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. దసరా పురస్కరించుకొని జాతరతో పాటు తొమ్మిది రోజులు జరిగే ఉత్సవాలకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సాపట్టాభిరామారావు ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలచార్యులు ఏర్పాట్లను చేశారు. కారేపల్లి క్రాస్ రోడ్ లో గ్రామస్తులు ఎర్రమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం



**ముదిగొండ సెప్టెంబర్ 22 మహా:** రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వెల్లువలా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం ముదిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కే కాదు రాష్ట్ర ప్రగతికి వేస్తున్న పునాదులను చూసి జిల్లా స్థాయి నాయకులే కాదు శాసనసభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయి అంటే 10 సంవత్సరాలు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తాయని భావించి శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. దురదృష్టకరం 10 సంవత్సరాలు ఈ రాష్ట్రం కెసిఆర్ కుటుంబం చేతిలో బందీ అయింది అన్నారు. ఆర్థికంగా, పాలన వ్యవస్థ ను పది సంవత్సరాల్లో విధ్వంసం చేశారని అన్నారు. వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని తెలిపారు. వ్యవస్థలను ఎత్తివేసి, వారు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది, 24 గంటలు పనిచేసిన ఈ వ్యవస్థలను సర్ ఇది ఎందుకు సమయం సరిపోని పరిస్థితి నెలకొంది అన్నారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిసాం అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో నెలకు 11 వేల కోట్లు వడ్డీలు కట్టడానికే సరిపోయింది అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలి అన్న సంకల్పంతో 26 వేల కోట్ల అప్పును గత పాలకులు 11.50 శాతంతో తీసుకువస్తే ఆ వడ్డీ రేటును 8 శాతానికి తగ్గించాం అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసిన పన్ను చెల్లిస్తున్నారు వారి పన్నులతోనే అధికారులు ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నాం, గత పాలకులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం ఈ రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు, ఉద్యోగ వ్యవస్థ జవాబుదారీగా ఉండాలి అన్నారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన 15 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పోయారు మా ప్రభుత్వం రాగానే నెలకు 700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని తెలిపారు.గత పది సంవత్సరాలు అభివృద్ధి అంటే ఏమిటో తెలియని పరిస్థితి ఉపాధి హామీలో భాగంగా 100 రోజుల పనిలో చేపట్టే కార్యక్రమాలకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించే వారిని విమర్శించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో ఒక బడి ఒక రోడ్డు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాష్ట్ర ప్రజలకు దక్కలేదు అన్నారు. కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనే నిర్మించాం కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టు కట్టలేదు, అటు గోదావరిపై లక్ష కోట్లు అప్పు తెచ్చి కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కుంగి పోయింది అన్నారు. లక్ష కోట్ల అప్పు తెచ్చారు అవి ఏమైపోయాయో ఎవరికీ తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఉంది అన్నారు. దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు గత పాలకులు చంపేశారు, తిరిగి ఆ ప్రాజెక్టుకు ప్రజా ప్రభుత్వం జీవం పోస్తుందని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చింది సరదాగా ఉందాం, నియోజకవర్గ ప్రజలతో సమయం కేటాయించి తిరుగుదాం అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతుంది. ఏ ఒక్క నిమిషం వృధా చేసిన రాష్ట్రానికి నష్టం చేసిన వారం అవుతాం అని భావించి యావత్ క్యాబినెట్ సభ్యులు రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నాను, అందుకే మధిర నియోజకవర్గ ప్రజలకు వారు కోరుకున్న మేరకు సమయం కేటాయించలేకపోతున్నానని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మధిర నియోజకవర్గ ప్రజల విలువైన ఓటును వినియోగిస్తున్నానని అన్నారు. తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కార్యక్రమం కింద రైతుల ఖాతాల్లో జమ చేసి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించింది అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించింది అన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం, పేదవాని కళ్ళల్లో ఆనందం చూసి ఇందిరమ్మ ప్రభుత్వం తన్మయం చెందుతుంది అన్నారు. పంటలకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యం సాగు చేసిన రైతులకు కింటాకు 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేసేందుకు సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 56వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మరో 30 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయించి మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21,635 కోట్లు పొట్టి లేని రుణాల మొత్తం మహిళా సంఘాలకు అందజేశామని తెలిపారు. రాష్ట్రంలోని లక్షలాది బిడ్డల చదువు ప్రజా ప్రభుత్వం బాధ్యత, రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల డైట్ చార్జీలను 40% కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉచితంగా ప్రపంచ స్థాయిని విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను 200 కోట్లతో నిర్మిస్తున్నామని రాష్ట్రంలో ఒకేసారి 14 పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

